కాలజ్ఞానం

దినఫలం

జూన్ 20, 2022

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆర్థికంగా ఎంతో అనుకూలమైన సమయం ఇది. పనులన్నీ పూర్తవుతాయి. అవరోధాలు, ఆటంకాలు తొలగుతాయి. మీకు సమస్యలు సృష్టించే వారుంటారు. ఉద్యోగంలో అధికారుల ప్రశంసలు  లభిస్తా యి. వ్యాపారంలో బాగా లాభాలు ఆర్జిస్తారు. ఆరోగ్యం కాపాడుకోవాలి. ఇంటా బయటా పని ఒత్తిడి ఉంటుంది. అనవసర స్నేహాలతో జాగ్రత్త.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

ముఖ్యమైన పనులు సునాయాసంగా పూర్తవుతాయి. ఉద్యోగంలో అధికారుల సహాయ సహకారాలు లభిస్తాయి. సంపద పెరిగే సూచనలున్నాయి. వ్యాపారపరంగా శ్రమ ఎక్కువవుతుంది. పలుకుబడి  పె రుగుతుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. హామీలు ఉండొద్దు. వృత్తి నిపుణులు బాగా శ్రమ పడితే కానీ ఫలితం కనిపించదు.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ఆదాయపరంగా తగినంత ప్రయత్నం చేస్తే అదృష్టం మీదవుతుంది. బాధ్యతలను సమర్థవంతంగా పూ ర్తి చేస్తారు.  అనుకూలమైన సమయం ఇది. ఉద్యోగంలో అవకాశాలు కలిసి వస్తాయి. మీ వల్ల  నలుగురికీ మేలు జరుగుతుంది. మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ప్రేమికులు సరదాగా గడుపుతారు. వ్యాపారులకు అన్ని విధాలా బాగుంటుంది.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుత ప్రయత్నాల్ని కొనసాగిస్తే విజయం సిద్ధిస్తుంది. జీవితంలో స్థిరత్వం ఏర్పడడానికి నాంది పలుకుతారు. ఉద్యోగంలో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. వ్యాపారంలో శ్రమ, ఒత్తిడి పెరుగుతాయి. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. వివాదాలకు ఇది సమయం కాదు. వృత్తి నిపుణులు కాస్తంత కష్టపడాల్సి ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఆకస్మిక ధనలాభ సూచనలున్నాయి. ఎటు చూసినా శుభ పరిణామాలే కనిపిస్తున్నాయి. ఉద్యోగ జీవితం సాఫీగా సాగిపోతుంది. చేస్తున్న పనులలో పురోగతి ఉంటుంది. భవిష్యత్తుకు సంబంధించి అవసరమైన ప్రణాళికలను ఆలోచిస్తారు. వ్యాపారంలో ఆర్థికంగా కలిసి వస్తుంది. మంచి పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

ఉద్యోగంలో అధికారులు ఆశించిన విధంగా లక్ష్యాలను పూర్తి చేస్తారు. అవసరాలకు తగ్గ డబ్బు లభిస్తుంది. వృత్తిలో మిశ్రమ ఫలితం ఉంటుంది. వ్యాపారంలో ఊహించని సమస్యలు ఎదురవుతాయి. ఒత్తిడికి గురి కాకుండా నిర్ణయాలు తీసుకోండి. మిత్రుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. విద్యార్థులు శ్రమపడాల్సి ఉంటుంది.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

ముఖ్యమైన పనులను పట్టుదలగా పూర్తి చేస్తారు. ఆదాయం నిలకడగా ఉంటుంది కానీ, ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో సహచరుల నుంచి సహాయ సహకారాలు అందుతాయి. మంచి పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది. ఎవరికీ హామీలు ఉండవద్దు. ఆరోగ్యం జాగ్రత్త. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వ్యాపారం నిలకడగా సాగిపోతుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

పిల్లల కోసం చేసే ప్రతి ప్రయత్నమూ కలిసి వస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తాయి మంచి పెళ్లి సంబంధం కుదురుతుంది. ఆదాయం పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. వ్యాపారంలో లాభాలకు అవకాశం ఉంది. కొన్ని కుటుంబ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి నిపుణులకు బాగుంది.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

గతంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు సత్ఫలితాలనిస్తాయి. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారులకు సమయం అనుకూలంగా ఉంది. నిరుద్యోగులకు ఉన్న ఊళ్లోనే మంచి కంపెనీలో ఉద్యోగం లభించే అవకాశం ఉంది. పలుకుబడిగలవారితో పరిచయాలు ఏర్పడతాయి. శుభ కార్యంలో పాల్గొంటారు. ఆరోగ్యం పరవాలేదు.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం 4, ధనిష్ఠ 1,2)

ఉద్యోగ ప్రయత్నాల్లో విజయం చేకూరుతుంది. ఇంటా బయటా సానుకూల వాతావరణం నెలకొని ఉంది.  వ్యాపారంలో కూడా శుభ ఫలితాలు ఉన్నాయి. ఆకస్మిక ధనలాభం ఉంది. భవిష్యత్తుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటారు. రుణాలు తీరుస్తారు. వృత్తి నిపుణులు సునాయాసంగా విజయాలు సాధిస్తారు. కోర్టు కేసులో విజయం సాధిస్తారు.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం 4, పూర్వాభాద్ర 1,2,3)

ఆకస్మిక ధనలాభ సూచనలున్నాయి. ఉద్యోగపరంగా మీరు తీసుకున్న నిర్ణయాలు   సత్ఫలితాలనిస్తాయి. తలపెట్టిన పనులు చాలావరకు పూర్తి చేస్తారు. దూర ప్రాంతం నుంచి ఆశించిన సమాచారం అందుతుంది. వ్యాపారులకు అన్ని విధాలా అనుకూల సమయం. ఆరోగ్యం పరవాలేదు. కొందరు మిత్రులు తప్పుదోవ పట్టించే అవకాశం ఉంది.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఇంటా బయటా బాగా ఒత్తిడి ఉంటుంది. ఆటంకాలు ఎదురయినా పనులు పూర్తవుతాయి. ముఖ్య కార్యాలను పట్టుదలగా కొనసాగించడం మంచిది. ఉద్యోగంలో ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయాలి. వ్యాపారంలో లాభాలు బాగా తగ్గి ఇబ్బంది పడతారు. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు తీసుకోండి. ఆర్థిక పరిస్థితి మిశ్రమంగా ఉంటుంది.